
ప్రతి రూటు కొన్ని రూట్ల

# రూటు



ఆటో సడన్ బ్రేకుతో ఆగింది. "గాంధీవగర్. ఉత్ రో" ఆటో డ్రైవర్ చాలా మితభాషిలా ఉన్నాడు.

సావిత్రి, జయలక్ష్మి మొహాలు చూసుకున్నారు.

"అట్లా ఎట్లా ఉత్తర్తాము? ఐమీన్ దిగుతాము. మాకు కావాల్సిన ఇంటి దగ్గర దింపు" సావిత్రి అంది.

"కోన్ సాఫర్?"

"మాకు తెలిస్తే నిన్నెందుకడుగుతామయ్యా!... ఇదిగో.. ఈ నెంబర్ పట్టుకెళ్ళి ఆ కిల్లీకొట్లో అడుగు" సా. తి పర్సుతీసి నాలుగు మడతలున్న ఓ బుల్లికాయితం ఇచ్చింది.

ఆటో డ్రైవర్ దానికేసి ఓ చూపు విసిరి, నిరసనగా పెదవి విరిచాడు.

"నువ్వే అడుగు"

జయలక్ష్మి ఉలిక్కిపడి. ది

"అదేమిటే నువ్వం. గాడు చెట్టంత ఆడకూతురిని పట్టుకుని"

"అబ్బబ్బ ఏందిటే అన్నేను, సంతోషించు ఇక్కడి వాళ్లంతే... బహువచనం అనేది ఒకటుందని వాళ్లకు తెలీదు... ఉండు నేనే వెళ్లి అడిగొస్తాను"

సావిత్రి గబగబా దిగి కిల్లీకొట్టుకేసి నడిచింది.

"జల్దీరా" ఆటో డ్రైవర్ సిగరెట్ వెలిగించుకుంటూ ఆదేశించాడు.

జయలక్ష్మి పళ్ళునూరింది. సావిత్రి అక్కడ కిళ్ళీకొట్టు వాడితో చేతులు తిప్పుతూ కాయితం చూపిస్తూ మాట్లాడుతోంది. కొట్టులో ఉన్న ముసలాయన కాసేపు కుడివైపూ కాసేపు ఎడమవైపూ చూపుడు వేలితో చూపించి, చాలా చెప్పేశాడు. ఈ యుగళగీతం కాసేపు నడిచాక సావిత్రి చేత్తో నుదుటిపై కొట్టుకుంది. ముసలాయన కొట్టు లోంచి దూకి తన నుదురు కొట్టుకున్నాడు. ఇద్దరూ ఆటో దగ్గరికి వచ్చారు. డ్రైవర్‌తో అన్నాడు.

"ఈమె కేమీ సమజయితలేదు సీదా పో క్రికెట్ ఆడుతుంటరు పోరగాళ్లు, అళ్ళనిచూడకు క్రికెట్ పోరగాళ్ళు మనకొద్దు. ఇంకా మీదికి పో ఆడ ఫుట్‌బాల్ పోరగాళ్ళుంటారు. అక్కడ్నే ఉంటది ఈ ఇల్లు"

సావిత్రి ఆటో ఎక్కింది మళ్లీ బయల్దేరింది ఆటో. కాస్త దూరం వెళ్లాక సడన్ బ్రేకు పడింది. డ్రైవర్ వీపుకు కొట్టుకుని మళ్లీ సీటు వీపుకి కొట్టుకున్న సావిత్రి చికాగ్గా అంది. "క్యా కరా భయ్యా"

"క్రికెట్ పోరగాళ్ళేరీ?"

నిజమే. అక్కడ మైదానం ఉంది గానీ క్రికెట్ పోరగాళ్లు లేరు. జయలక్ష్మి విసుక్కుంది.

లేకపోతే పోనీయవయ్యా ఎలాగూ మనకు క్రికెట్ పోరగాళ్ళు వద్దన్నాడు కదా కొట్టబ్బాయ్. మనక్కావాల్సింది ఫుట్‌బాల్ పోరగాళ్ళు. ఇంకా ముందుకు పోదాం పద"

"క్రికెట్ పోరగాళ్లు రానిదే ఫుట్‌బాల్ పోరగాళ్లు ఎలా వస్తారమ్మా. పైగా ఇక్కడ క్రికెట్ కనిపించలేదు కదా మరి ఇదే ఫుట్‌బాల్ గ్రౌండ్ కాదని మనకేం గ్యారంటీ?" ఆటో డ్రైవర్ మితభాషి కాదని తేలింది.

జయలక్ష్మి నోరు వెళ్ళబెట్టింది.

"నీకు ఇంత బాగా తెలుగు వస్తే ఇందాకట్నుంచి ఎందుకా హిందీ కూతలు కూస్తున్నావ్?"

"నేను 10వ తరగతి వరకూ తెలుగు మీడియంలో చదువుకున్నాను" చాలా గర్వంగానూ, కోపంగానూ చెప్పాడు" మీకు హిందీ వచ్చో రాదో చూద్దామని మాట్లాడాను. ఈ ఊరికి వచ్చేవాళ్లు హిందీ నేర్చుకుని రావాలి. తెలుసా?"

"అలాగా! నాకు రాదు హిందీ. పోన్లేమా సావిత్రికి వచ్చుగా తను ఐదేళ్ల నుండి ఇక్కడే ఉంటోంది"

"మీరిద్దరూ భాషా ప్రవీణ కోర్సు ఆపి ముందు అడ్రస్ సంగతి చూస్తారా?" సావిత్రి చికాగ్గా అంది.

ఇంతలో ఓ 14 ఏళ్ల కుర్రాడు విజిల్ వేసుకుంటూ ఆటో డ్రైవర్ కళ్ళబడ్డాడు. ఆ కుర్రాడి పక్కకు బర్రుమంటూ ఆటోను ఆపాడు.

"క్యా భాయ్! క్రికెట్ నహీ ఖేల్‌తా ఆజ్"

కుర్రాడు అర్థం కానట్టు చూశాడు.

"క్రికెట్ ఆడ్డంలేదా ఈ రోజు అని అడుగుతున్నాడు" పళ్ళు కొరుకుతూనే చెప్పింది సావిత్రి.

"అదా! ఆడేశాం"

"అప్పుడే?" డ్రైవర్ ఆశ్చర్యపోయాడు.

"ఆ మేము ఐదు ఓవర్లలో ఆలౌట్ అయ్యాం. బంగ్లాదేశ్ నాలుగు ఓవర్లలో గెలిచేసింది"

"అలాగా? నువ్వెన్ని రన్స్ చేశావ్?" ఉత్సాహంగా అడిగాడు డ్రైవర్.

"నేనెందుకూ రన్స్ చేయడం?"

"ఓహో నువ్వు బౌలర్‌వా? పోన్లే ఎన్ని వికెట్లు తీశావ్?"

"నేనెందుకు వికెట్లు తీయడం?"

"అబ్బబ్బ మరైతే ఏం చేశావ్?"

"ఏమీ చేయలేదు. నేనేమైనా కెప్టెన్‌నా పాడిచేసేందుకూ గ్రౌండ్‌కెళ్ళి రెస్టు తీసుకున్నా"

"ఇతను తప్పక మరో రెండేళ్లలో భారత్ క్రికెట్ జట్టులో చేరిపోతాడు మేడమ్" ఆటో డ్రైవర్ వెనక్కి తిరిగి అన్నాడు.

"ఔనౌను. ఇతనికి సరైన టెంపర్‌మెంట్ ఉంది. అయితే నీకు ఆ క్రికెట్ కూడా తెలుసన్నమాట" జయలక్ష్మి ఆసక్తిగా అంది.

సావిత్రి పళ్ళు కటకట లాడాయి.

"మీరిద్దరూ ఈ పిడకల వేట ఆపుతారా లేదా?"



అరిచింది.

"కాస్త ముందుకు పోనియ్యవయ్యా... అక్కడ టైలర్ షాపుంది అతన్ని అడుగుదాం"

ఆటో టైలర్ షాపు ముందు ఆగింది. తన ప్రయాణీకులతో కొంత స్నేహం కుదిరిందనుకున్నాడు ఏమో డ్రైవర్ తనే స్లిప్ తీసుకుని టైలర్ దగ్గిరికెళ్ళాడు.

"ఏ నంబర్ కహా 'హై'గాభాయ్" అడిగాడు.

"నెంబర్ చదువు నాకు కనిపించదు" అన్నాడు టైలర్.

డ్రైవర్ చదివాడు.

"రెండూ డాష్ రెండూ డాష్ మూడు వందల నలభై తొమ్మిది బై ఐదు డాష్ ఏభై ఒకటి...."

"తెల్వదు"

"అలాగంటే ఎలా కొంచెం చూడు.."

"ఏంది చూసేది? రెండూ డాష్ రెండూ డాష్ మూడు వందల నలభై తొమ్మిది ఇల్లు కావాల్నంటే చూపిస్తా ఆ బైలు నాకు తెల్వదు"

"పోనీ అదెక్కడుందో చెప్పు"

చెప్పాడు. ఆటో నేరుగా ఒక ఇల్లు చేరుకుంది.

ఇంటి ముందు మొక్కకు నీళ్ళుపోస్తున్న ఒక పద్దెనిమిదేళ్ళ అమ్మాయి గేటు దగ్గిరికి వచ్చింది.

సావిత్రి ఇంటినెంబర్ చెప్పింది.

"ఆ ఇంట్లోవాళ్ళ పేర్లు చెప్పగలరా?" అమ్మాయి అడిగింది.

"రామారావుగారండి. జి. రామారావు"

"పొడుగ్గా నల్లగా ఉంటారా? పొట్టిగా తెల్లగా ఉంటారా?"

సావిత్రి జయలక్ష్మి మొహాలు చూసుకున్నారు.

"తెలీదండీ. ఆయన్ని మేమెప్పుడూ చూడలేదు. వాళ్ళ అబ్బాయికి ఈమె కూతుర్ని మాట్లాడాలని వచ్చా..." సావిత్రి జయలక్ష్మిని చూపిస్తూ అంది"

"ఓహో!" ఆ అమ్మాయి ఒక్క క్షణం ఆగి. 'ఉండండి అమ్మనడుగుతా' అంటూ లోపలికి పరిగెత్తింది. దాదాపు వెంటనే ఓ యాభై ఏళ్ళ స్త్రీ బయటకు వచ్చింది.

"రామారావుగారంటే ఎల్ఐసిలో పనిచేసే ఆయనాండీ!' అడిగిందావిడ.

"కాదండీ ఆర్టీసీలో పనిచేస్తారు. ఆయన కొడుకు ఛార్టర్డ్ అకౌంటెంట్"

"అయితే ఆ పక్కింటివాళ్ళయుండాలి" తల్లి కూతురితో అంది.

"అవును. వాళ్ళింటి ముందు ఛార్టర్డ్ అకౌంటెంట్ బోర్డుంది" కూతురు ఒప్పుకుంది.

"అయితే ఇలా చూడండి... ఇటు తిన్నగా వెళ్ళి కుడివైపుకు తిరగండి. మళ్లీ తిన్నగా వెళ్ళి సెకెండ్ టర్నింగ్ టుది రైట్... అక్కడ ఒక పోస్టుడబ్బా ఉంటుంది. డబ్బాకు ఎదురుగా ఓ గల్లీ ఉంటుంది. అందులో..." ఆలోచిస్తూ చెప్పింది... ఒకటి, రెండు, మూడు... ఆ నాలుగో ఇల్లు... ఇంటి ముందు రెండు అశోక వృక్షాలుంటాయి"

"ఇక్కడ అన్ని ఇళ్లముందూ అశోకవృక్షాలున్నాయి కదా" గొణిగింది జయలక్ష్మి.

సావిత్రి నిస్సహాయంగా ఆటో డ్రైవర్ కేసి చూసింది.

"పదండి నాకర్థమైంది" అన్నాడు డ్రైవర్.


ఆటో చెప్పిన గల్లీలన్నీ తిరిగింది. మధ్యలో 2–2–349 కనిపించినపుడల్లా జయలక్ష్మి ఆటోను ఆపి గేటు దగ్గిరికి వెళ్లి చూడసాగింది. రెండు ఇళ్ళల్లో అల్సేషియన్లు భౌమంటూ గేటుపైకి ఉరికేసరికి ఆ ప్రయత్నం మానుకుంది. డ్రైవర్ ఓ ఇంటి ముందు ఆపాడు. సావిత్రి తన చేతిలో కాయితం విప్పి చూపింది. గేటు మీద నెంబరును, కాయితాన్ని మార్చిమార్చి చూసింది.

"యురేకా' అంటూ ఆటో దిగింది.

జయలక్ష్మి మీటర్ చూసింది దాదాపు పాతిక రూపాయలు. గుండె గుభేల్మంది. చిక్కమొహం వేసుకుని పర్సు తీసింది.

"ఇంకో రెండ్రూపాయలివ్వమ్మా. ఇంతసేపు తిరిగాము కదా..."

మారు మాట్లాడకుండా ఇచ్చింది హాలు తలుపు దాకా వెళ్ళారు. లోపల్నించి నవ్వుతూ మాటలు వినిపిస్తున్నాయి.



ట్రీవ్స్

నిన్న మీ ఆఫీసులో అందరూ నిద్రపోతుండగా నువ్వు నిద్రపోకుండా టీ తాగడానికి క్యాంటిన్ కెళ్తే మీ మేనేజరు నీకు 'మెమో' ఇచ్చి నువ్వు నిద్రపోలేదని సీరియస్‌గా వార్నింగ్ కూడా ఇచ్చాడా? చిత్రంగా ఉందే?" మురిగేష్‌తో అన్నాడు ముకుందం.

"మరి నిద్రపోకపోతే వార్నింగివ్వడంట్రా? మేం పన్జేసేది 'ట్రీవ్స్' మీద రీసెర్చ్ చేసే ఆఫీసులో"

చందు. వై, వేటపాలెం.

"ఇంకాస్త తీసుకోండి, బావగారు. అంతా సెటిలైపోయ్యాక కూడా కతికితే అతకదని కూర్చుంటే ఎలా?" ఓ పెద్ద మగాడి గొంతు గట్టిగా అంటోంది.

"మీ అదృష్టమనుకోండి ఇలా సెటిలైపోవడం. ఇవాళసలు వేరే సంబంధం వాళ్ళు రావాల్సింది. మీరు రేపు వస్తానన్నారుకదాని వాళ్ళను ఇవాళ రమ్మన్నాం. వాళ్లకంటే మీరు ముందొచ్చారు. బేరం కుదిరింది. అంతా మీ అమ్మాయి అదృష్టం" సూర్యకాంతం లాంటి ఆడకంఠం ఖంగుమంది.

'బాబ్బాబూ మీకు పుణ్యం వుంటుంది మరి సంబంధాలు చూడకండి. మీరడిగిందానికి ఒప్పుకున్నాం కదా..."

"అదే మీ అదృష్టమంటాము. మీరు రావడం ఓ గంట ఆలస్యమై ఉంటే వాళ్ళు వచ్చేసేవారేమో..."

జయలక్ష్మి, సావిత్రి మెట్లు దిగారు. గేటు బయటకు వచ్చారు.

"మళ్ళీ ఆటో దొరకడం కష్టం కదూ" జయలక్ష్మి మామూలుగా మాట్లాడ్డానికి ప్రయత్నిస్తోంది.

"ఇంక ఆటో ఎందుకు? బస్సులో వెళ్దాం" సావిత్రి అంది.

ఇంతలో ఆటో వచ్చి వాళ్ళ పక్కన ఆగింది.

"పదండి నాకు సవారీ దొరకలేదు"

డ్రైవర్ పిలిచాడు. తిరుగుప్రయాణం చాలా మౌనంగా సాగింది.